బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

బాన్సువాడ, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బాన్సువాడలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తాలో పటాకులు కాల్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు షేక్ జుబేర్, నాయకులు గణేశ్, మాజీ సర్పంచ్ విఠల్, రమేశ్ యాదవ్, ఫహీముద్దీన్, గౌస్, మధు, గంగవ్వ, మోతీరాం, అఫ్రోజ్, ఆటోమౌలా, నాగరాజు, సాయిలు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, గంప గోవర్ధన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

కాచాపూర్‌లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రలకు క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

భిక్కనూరు, ఆగస్టు 27 : మాజీ సీఎం కేసీఆర్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు రుణపడి ఉంటామని కాచాపూర్ గ్రామ రైతులు, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కాచాపూర్‌లో ఉన్న సొసైటీ వద్ద కేసీఆర్, గంప గోవర్ధన్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంప గోవర్ధన్ చేసిన కృషితో కాచాపూర్ ప్రత్యేక సొసైటీ ఏర్పడిందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

డిపోలోని సమస్యలను పరిష్కరించాలి

నల్ల బ్యాడ్జీ ధరించి నిరసన తెలియజేస్తున్న ఆర్టీసీ డ్రైవర్

కామారెడ్డి, ఆగస్టు 27 : టీజేఎస్ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం కామారెడ్డి డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2013 ఆర్పీఎస్ బాండ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. 2017 వేతన సవరణ బకాయిలను చెల్లించాలని, అలవెన్సును తక్షణమే పెంచాలని, 2021 వేతన సవరణ అమలు చేయాలని, ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను అనుమతించాలన్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ కామారెడ్డి డిపో నాయకులు వీడీ దాస్, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, వెంకటిగౌడ్, లింగం, క్రాంతి పాల్గొన్నారు.

వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, ఆగస్టు 27 : డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి సంబంధిత డివిజన్, మండలస్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డెంగీ, మలేరియా కేసులు నమోదు అవుతున్నాయని, ఈ వ్యాధులు మరింత వ్యాపించకుండా వైద్య, ఆరోగ్యశాఖ, మున్సిపల్, పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఓటరు జాబితా నమోదు 2025 పై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఇంటింటి సర్వే చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, 1 జనవరి 2025 నాటికి 18 ఏండ్లు నిండే వారందరిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. పంట రుణమాఫీ కానీ 12 వేల 56 మంది రైతుల వివరాలు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కామారెడ్డి, ఆగస్టు 27 : బీవీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1న సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్, బాధ్యులు శివకుమార్, శ్రవణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన

కామారెడ్డి, ఆగస్టు 27 : దోమకొండలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కళాబృందం సభ్యులు డ్రగ్స్, మత్తు పదార్థాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాబృందం సభ్యులు ప్రభాకర్, శేషారావు, సాయిలు, పోలీసు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రాజంపేట్, ఆగస్టు 27 : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రాజంపేట ఎస్సై పుష్పరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. సైబర్ మోసాలకి గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు.

నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల సీజ్

కామారెడ్డి రూరల్, ఆగస్టు 27 : కామారెడ్డి మండలం దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పాత కలెక్టరేట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నంబర్ ప్లేట్ లేని, ట్యాంపరింగ్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. దేవునిపల్లి పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయంలో ఆడిట్

నస్రుల్లాబాద్, ఆగస్టు 27 : బీర్కూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం డీఆర్డీవో సీబీవోలు సంగమేశ్వర్, రాముగౌడ్ 21 గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్ యాదవ్ ఉన్నారు.

వార్డుల వారీగా ఓటరు లిస్టు సర్వే

నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రవీణ్

బాన్సువాడ రూరల్/లింగంపేట/నస్రుల్లాబాద్, ఆగస్టు 27 : గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బాన్సువాడ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో బూత్ లెవెల్ అధికారులు మంగళవారం వార్డుల వారీగా ఓటర్ లిస్టు సర్వే చేశారు. పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్లు, మృతి చెందిన వారి వివరాలు, కొత్త ఓటర్ల నమోదుపై బీఎల్వోతో చర్చించారు. సర్వేను త్వరగా చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సృజన్‌రెడ్డి, రాజేశ్, సాయికుమార్, నవీన్, భరత్, ప్రశాంతి, రహీలాబేగం ఉన్నారు. లింగంపేట మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల విభజన కొనసాగుతున్నదని ఎంపీవో మలహరి అన్నారు. నస్రుల్లాబాద్‌లోని సమీకృత సముదాయ భవనంలో తహసీల్దార్ ప్రవీణ్ బీఎల్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీటీ భావయ్య, గిర్దావర్ హన్మాండ్లు పాల్గొన్నారు.

బోరు ప్రారంభం

కామారెడ్డి, ఆగస్టు 27 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ కమ్యూనిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ మంగళవారం బోర్‌ను ప్రారంభించారు.

ప్రవీణ్‌గౌడ్‌కు నివాళి

బాన్సువాడ, ఆగస్టు 27 : బీసీ విద్యార్థి సంఘం నాయకుడు ప్రవీణ్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణంలోని ఠాగూర్ కళాశాలలో మంగళవారం సంతాప సభ నిర్వహించి ప్రవీణ్‌గౌడ్ చిత్రపటానికి ఏబీవీపీ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై అనుక్షణం పోరాడిన వ్యక్తి బీసీ విద్యార్థి సంఘం నాయకుడు ప్రవీణ్‌గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏబీవీపీ మాజీ రాష్ట్ర నాయకుడు కోనాల గంగారెడ్డి, చందూరి హన్మాండ్లు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, టీఓఎస్ఎఫ్ నాయకుడు పుట్ట భాస్కర్, టీఎస్పీ శ్రీకాంత్, ఎల్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు జీవన్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు దత్తు, విజయ్, అనిల్, రాఘవ, విద్యార్థి సంఘాల నాయకులు సాయిలు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు బాలబాలికల హాకీ టోర్నమెంట్

కామారెడ్డి, ఆగస్టు 27 : జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 17 ఏండ్లలోపు ఉన్న బాలబాలికలకు గురువారం హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు హాకీ టోర్నమెంట్ జిల్లా అధ్యక్షుడు నీలం లింగం, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, కోశాధికారి మధుసూదన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9494259901 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

కామారెడ్డి, ఆగస్టు 27 : విశ్వ విద్యాలయాలకు ఉపకులపతులను వెంటనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నామని కాంట్రాక్ట్ ఉద్యోగులు అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డెయిరీ కళాశాల ఎదుట మంగళవారం నిరసన తెలియజేశారు. తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాధవి, సురేందర్, శ్రీనివాస్, శరత్, శైలజ, స్వాతి, కిషన్‌రావు, సదానందం పాల్గొన్నారు.

'అమృత్' పనులు ప్రారంభించాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 27 : అమృత్ మహోత్సవంలో భాగంగా 90 లక్షల రూపాయల పనులు ప్రారంభించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ, నీటి పారుదల, జాతీయ రహదారి అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తానని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీటిని అందించే లక్ష్యంతో రూ.రెండు కోట్ల 50 లక్షల వ్యయంతో కొనసాగుతున్న పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. శానిటరీ అధికారులు శుభ్రత విషయంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగీ తదితర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

బాన్సువాడ, ఆగస్టు 27 : బాన్సువాడలోని మినీ స్టేడియంలో విద్యార్థుల కోసం పోటీలను మున్సిపల్ చైర్మన్ గంగాధర్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి, నార్ల ఉదయ్ గుప్తా, కౌన్సిలర్లు హకీం, రఫిక్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్, గంగామణి, జానకి, రవి, అనిల్, సుప్రియ, ప్రియంక, కానిస్టేబుల్ బుజ్జి, ఎస్టీ వసతి గృహం వార్డెన్ విజయభారతి పాల్గొన్నారు.

రేపు జాతీయ క్రీడా పోటీలు

కామారెడ్డి, ఆగస్టు 27 : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29వ తేదీన జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలో, సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీర్కూర్‌లో రోడ్డు పనుల పరిశీలన

నస్రుల్లాబాద్, ఆగస్టు 27 : బీర్కూర్‌లో నూతనంగా రూ. 7.20 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను ఆర్‌అండ్‌బీ డీఈ మోహన్ మంగళవారం పరిశీలించారు. త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు.

సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

భిక్కనూరు, ఆగస్టు 27 : సౌత్ క్యాంపస్‌లో 2వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 163 మంది రెగ్యులర్ విద్యార్థులకుగాను 20 మంది బ్యాక్‌లాగ్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షా కేంద్రాన్ని ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ తనిఖీ చేశారు. ఇందులో 173 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.

ప్రతి ఇంటికీ శుద్ధజలాలు అందించడమే లక్ష్యం

ఎల్లారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- ఎల్లారెడ్డిలో అమృత్ 2.0 పథకం ప్రారంభం, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డి, ఆగస్టు 27: పట్టణంలో ప్రతి ఇంటికీ శుద్ధజలాలను అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ప్రాంగణంలో అమృత్ 2.0 పథకం ద్వారా మంచినీటి సరఫరా పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. పథకంలో భాగంగా నాలుగు ఈఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులను నిర్మించి 47కిలోమీటర్ల పైప్‌లైన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు. పట్టణంలో ట్యాక్‌బండ్ పనులు వేగవంతం చేశామని, డబుల్ బెడ్ రూం ఇండ్లు త్వరలోనే ఇస్తామని తెలిపారు. పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేల విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కుర్మ సాయిబాబా, కుడుముల సత్యనారాయణ, సద్యద్ ఆరిఫ్, షేక్ గయాజుద్దీన్, నునుగొండ శ్రీనివాస్, నాగం గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

ఎల్లారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 303మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రామారెడ్డి, ఆగస్టు 27: విద్యార్థులు కష్టపడి చదివి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. సదాశివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ పాఠశాలలను ఆయన మంగళవారం సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత స్థానంలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా అని ప్రశ్నించారు. అమ్మ ఆదర్శ పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. ఆయనవెంట తహసీల్దార్ గంగాసాగర్, ఎంఈవో యోసెఫ్, ఎంపీడీవో సంతోష్, ప్రిన్సిపాల్ రాజేందర్, అధ్యాపకులు భానుమతి, రాజశేఖర్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

భిక్కనూరు, ఆగస్టు 27 : విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. భిక్కనూరు మండల పరిధిలో ఉన్న సౌత్ క్యాంపస్‌లో ఆయన మంగళవారం మాట్లాడారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పేస్కేలుతోపాటు డీఏ, హెచ్ఆర్ఏతో కూడిన యూజీసీ పే స్కేల్ వర్తింపజేయాలని కోరారు. తాము అందిస్తున్న సేవలను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యాలాద్రి సునీత, రమాదేవి, వైశాలి, దిలీప్, శ్రీకాంత్, నిరంజన్, సరిత, శ్రీమాత తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

లింగంపేట, ఆగస్టు 27: లింగంపేటలో దోమల నివారణ కోసం మంగళవారం మందును పిచికారీ చేయించినట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు తెలిపారు. ఎనిమిదో వార్డులో ఇంటింటి సర్వేను నిర్వహించి, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో డీఎంవో కార్యాలయ సిబ్బంది ఠాగూర్, రాంరెడ్డి, సూపర్‌వైజర్లు యాదగిరి, చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, వైద్య సిబ్బంది నౌసిన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న డీఈవో రాజు

లింగంపేట, ఆగస్టు 27: అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చేపడుతున్న పనులు పెండింగ్‌లో లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి, డీఈవో రాజు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, తాగునీటి పనులను పరిశీలించారు. ఆయనవెంట ఎంపీడీవో నరేశ్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, పంచాయతీ సిబ్బంది సాయిలు ఉన్నారు.

జూదరుల అరెస్టు

లింగంపేట, ఆగస్టు27: లింగంపేట మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో జూదం అడుతున్న వారిని పట్టుకున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. అటవీ ప్రాంతంలో జూదం అడుతున్నట్లు పక్క సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. అటవీ ప్రాంతంలో జూదం అడుతున్న వారి నుంచి పేక ముక్కలు, సెల్‌ఫోన్‌లతో పాటు 37,730 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆరుగురు పట్టుబడగా.. ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

లింగంపేట, ఆగస్టు 27: గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై 1098 సిబ్బంది మోహన్ మోతె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల రక్షణ భవన్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కులను విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు రజితారాణి, జయశ్రీ, శ్రీనివాస్, విశాల్, హసన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు సంగీత అన్నారు. ఎల్లారెడ్డిలోని ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులను పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సచిన్, లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

మాచారెడ్డి, ఆగస్టు 27 : సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. పాల్వంచ, సోమార్‌పేట పాఠశాలలో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ డాక్టర్ నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు రూప్‌సింగ్, నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డి/ గాంధారి/ లింగంపేట, ఆగస్టు 27: గాంధారి మండలంలోని పొతంగల్ కలాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నేత్ర వైద్య సహాయ అధికారి హరికృష్ణ మొత్తం 176మంది విద్యార్థులను పరీక్షించి, వారిలో తొమ్మిది మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. పలువురికి కంటి అద్దాలను రెఫర్ చేశారు. వైద్యులు సాయికుమార్, ఇష్యాంత్ అలీ, గౌతమి తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలోని బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లోని మొత్తం 170 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జలుబుతో బాధపడుతున్నవారికి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ క్రాంతి, సిబ్బంది ఉమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు సంగీత అన్నారు. ఎల్లారెడ్డిలోని ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులను పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది సచిన్, లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ఎల్లారెడ్డి, ఆగస్టు 27: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి పట్టణ శివారులో మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సోమార్యాగడి తండాకు చెందిన అజ్మీరా సర్దార్(45) మంగళవారం బాన్సువాడకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డి సమీపంలోని ఆదర్శ పాఠశాల వద్దకు రాగానే.. ప్రమాదవశాత్తు వాహనంపై నుంచి కింద పడిపోయాడు. అతడి పైనుంచి వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి కొడుకులు రిషికుమార్, వంశీ ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా గోకులాష్టమి

గాంధారి/ నాగిరెడ్డిపేట/ బాన్సువాడ, ఆగస్టు 27: గాంధారితోపాటు పలు గ్రామాల్లో మంగళవారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. గాంధారిలోని అంగడిబజార్‌లో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు తండాల్లో మధుర లంబాడీలు జెండాలను ఆవిష్కరించారు. నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలో స్వాధ్యాయ పరివారం ఆధ్వర్యంలో గోకులాష్టమి సందర్భంగా డీజే చప్పుళ్ల మధ్య చిన్ని కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణతో చిన్నారులు ర్యాలీ తీశారు. ప్రధాన కూడళ్లల్లో ఏర్పాటుచేసిన ఉట్టీలను కొట్టారు. అమెరికాలోని శాండిగోలో ఉన్న రాధాకృష్ణ మందిరంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో బాన్సువాడ అయ్యప్ప ఆలయ కమిటీ మహా పాదయాత్ర గురుస్వామి వినయ్‌కుమార్ దంపతులు పాల్గొన్నారు.

అమెరికాలోని శాండిగోలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

నేడు 'గురుకులం'లో స్పాట్ అడ్మిషన్లు

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 27: పెద్దకొడప్‌గల్ సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీలో నేడు(బుధవారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్సీ -6, క్రిస్టియన్ -1, మైనార్టీ-1 సీటు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

బిచ్కుంద, ఆగస్టు 27: మండలంలోని చిన్నదేవాడ గ్రామ ఎంపీఎస్‌లో పనిచేసి, బదిలీపై వెళ్తున్న మారుతిని గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు వేద్‌భూషన్, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయుడు నాగ్‌నాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయి, ఏఏపీసీ చైర్‌పర్సన్ జానాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

మద్నూర్, ఆగస్టు 27: మండలంలోని నడిమి హనుమాన్ ఆలయం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో రూ.లక్ష